తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
29 అక్టోబర్ 2025
పేజీలు : 10
Follow :



# పిఎస్‌లలో డిఐజి తనిఖీలు

**నాగర్ కర్నూల్, అక్టోబర్ 28(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా మంగళవారం నాడు పోలీస్ కార్యాలయం, నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ను తనిఖీలో భాగంగా 7వ జోన్ డీఐజీ ఎల్ ఎస్ చౌహన్ అన్ని రికార్డ్సులను, వివిధ విభాగాలను తనిఖీ చేయడం జరిగిందని అలాగే అన్ని రికార్డ్స్ పరిశీలించిన అనంతరం సక్రమంగా ఉన్నాయని మంచి గా పని చేసి మీ జిల్లాకి మంచి పేరు తేవాలని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్, నాగర్ కర్నూల్ సీఐ అశోక్ రెడ్డి, డిసిఆర్ బిసిఐ ఉపేందర్ రావు, ఎస్బిసిఐ కనకయ్య నాగర్ కర్నూల్ ఆర్ఐ జగన్‌తో పాటు జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్స్ పాల్గొనడం జరిగింది.

# బాల్య వివాహాలు జరుగకుండా జాగ్రత్త

- పెళ్లి చేసేందుకు సన్నద్ధం అవుతున్నా, పెళ్లి కుదిర్చిన పెద్దలు, పూజారులు, కేసులు నమోదు చేయాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మిగతా4లో





## ఆరుగాలం కష్టపడిన పంట...

# అరగంటలో వర్షార్పణం

- కొనుగోలు కేంద్రాల వద్ద వానకు కొట్టుకుపోయిన ధాన్యం
- తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**చిలప్ చేడ్, అక్టోబర్ 28 (జనంసాక్షి) :** మండలంలో అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి అంతా వర్షార్పణం అయ్యింది. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరి ధాన్యం రైతులు ఆగమయ్యారు. అరగంటలో నోటి కాడికి వచ్చిన ముద్ద లాగేసినట్టు భారీ వర్షానికి ధాన్యం తడవడంతో రైతులు తల్లడిల్లుతున్నారు. మండల కేంద్రమైన చిలప్ చేడ్ తో పాటు శీలంపల్లి, సోమక్కపేట, చండూర్, చిట్కూల్, గౌతాపూర్,ఫైజాబాద్, బండపోతుగల్, అజ్జమర్రి, గంగారం, జగ్గంపేట గ్రామాల్లోని ఐకేపీ,పిఎసి ఎస్ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యం రాత్రి కురిసిన కుండపోత వర్షంతో ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసిపోయాయి. ఆరబెట్టిన ధాన్యం వాన వరదకు కొట్టుకుపోవడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. రైతులు ధాన్యం ఒక దగ్గరకు చేసేందుకు ఇబ్బందులు పడ్డారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరపెట్టిన ధాన్యం కొట్టుకుపోవడనికి సరైన వసతులు లేకపోవడమేనని వాపోతున్నారు. కేంద్రాల్లో కొనుగోళ్లు జాప్యం వల్ల ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం తడిసిముద్దయి ందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు.



ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు కొనుగోళ్లను వేగవంతం చేయడంతో పాటు తడిసిన ధాన్యం కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# పీఎం ధన్ ధాన్య కృషి యోజన వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 28(జనం సాక్షి):** పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలు కు వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో పీఎం ధన్ ధాన్య కృషి యోజన కమిటీ సభ్యుల తొలి సమావేశం నిర్వహించగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సహజ మరియు సేంద్రీయ వ్యవసా యాన్ని విస్తరించడం, రైతుల ఆదాయం, గ్రామీణ జీవనో పాధికి మద్దతు ఇస్తూ స్థిరమైన వాతావరణ స్థితిస్థాపక వ్యవసాయాన్ని స్వీకరించడమే పథకం ఉదేశ్యం అని ఆమె తెలిపారు. అయితే జిల్లాలో ఆ పథకం అమలుకు సంబంధిత మిగతా3లో

# రైతులు నష్టపోకుండా చూడాలి

- గద్వాల కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 28 (జనం సాక్షి)** ముందా తుపాను ప్రభావం వల్ల రానున్న మూడు రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. రైతులు ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి మిగతా2లో

# అవినీతికి తావులేకుండా ప్రతి ఉద్యోగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- కలెక్టర్ కార్యాలయంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవం




**మహబూబ్ నగర్ బ్యూరో 28 (జనం సాక్షి)** ప్రభుత్వ శాఖ ద్వారా చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు ఎటువంటి లోపం లేకుండా బాధ్యతతో, అవినీతి రహితంగా, పారదర్శకంగా అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించిన విజిలెన్స్ అవగా హన వారోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మిగతా3లో

# ఫూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రానికి శంకుస్థాపన

**మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 28 (జనం సాక్షి)**
మహబూబ్ నగర్ నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రాంగణంలో సిడిఎంఎ నిధులు 10 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న ఫూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరం నడిబొడ్డున ఉన్న ఈ ప్రాంతంలో వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మించేందుకు గత ప్రభుత్వం ప్రయత్నించారని, ఇలాంటి మంచి వాతావరణంలో అత్యున్నతమైన ప్రదేశంలో అందరికీ ఉపయోగపడే విధంగా ఒక నాలెడ్జ్ సెంటర్ పెట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, అందుకు ఎంతో శ్రమించామని ఆయన తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఇప్పటివరకు ఎన్నో శంకుస్థాపనలు చేయడం జరిగిందని, కానీ ఈరోజు శంకుస్థాపన చేసినంత ఆనందం ఇప్పటి వరకు తనకు ఎప్పుడు కలగలేదని అన్నారు. అన్ని వయస్సుల వారికి ఉపయోగపడే విధంగా విజ్ఞాన కేంద్రం తీర్చిదిద్దుతామని తెలిపారు. ఫూలే ఆదర్శ దంపతులను , రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ఫూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంగా నామకరణం చేయడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక తరగతులు నిర్వహించుట కోసం హాల్స్ నిర్మాణం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వసంత, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరెందర్ రాజు, సిజే బెనహార్, శ్రీనివాస్ యాదవ్, నవనీత, ఫయాజ్, పీర్ మహ్మద్ సాదిక్, చర్ల శ్రీనివాసులు, జహీర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.





## కోనుగోలు కేంద్రంను సందర్శించిన జిల్లా కలెక్టర్

**మహబూబ్ నగర్ టౌన్ 28 (జనం సాక్షి)**
వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మొక్కజోన్న (మక్కలు) కోనుగోలు కేంద్రంను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం సందర్శించారు. బీమక్కలు ఎండబెట్టుకొని శుభ్రముగా తీసుకువస్తే ప్రభుత్వ మద్దతు ధర లభించునని రైతులకు కలెక్టర్ సూచన చేశారు. అనంతరం అప్పాయిపల్లి గ్రామంలో మెసర్స్ బాలజి ఇండస్ట్రీస్ కాటన్ జిన్నింగ్ మిల్లును ఆమె సందర్శించారు. పత్తి రైతులతో కలెక్టర్ మట్లాడుతూ తమ పత్తిని కపాస్ కిసాన్ అప్లో స్లాట్ బుక్కింగ్ చేసుకొని వస్తే సి.సి.ఐ.పత్తి కొనుగోలు చేస్తుందని తెలిపారు పత్తిని అరబెట్టుకొని తీసుకోనివస్తే, తేమ శాతం 8 నుండి 12 శాతం వున్నట్లైతే మద్దతు ధరలు లభించునని రైతులకు ఆమె తెలిపారు. రైతులు తెచ్చినట్టువంటి పత్తిని తేమ శాతం పరిశీలించెటప్పుడు ఒకటికి నాలుగు సార్లు పరిశీలించి రైతులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా పారదర్శకంగా సి.సి.ఐ. కొనుగోళ్ళు జరగాలని సూచించినారు. మొంథా తుఫాన్ కారణంగా రేపు, ఎల్లుండి వర్షం పడే అవకాశం వున్నందున రైతులు కొనుగోలు కేంద్రానికి వచ్చెటప్పుడు తమ సరుకులను అరబెట్టుకొని తీసుకురావలెనని లేనిచో మద్దతు ధర లభించదని సూచించారు.

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఏవో



**చిలప్ చేడ్, అక్టోబర్ 28 జనంసాక్షి :**
మండల పరిధిలోని జగ్గంపేట గ్రామ ఐ కే పి పిపిసి సెంటర్ను ఏవో రాజశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ అకాల వర్షానికి తడిచిన ధాన్యాన్ని రైతులు ఆరబెట్టుకోవాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా తడిచిన వడ్లు మొలకెత్తకుండ 50 గ్రా. ఉప్పు లీటరు నీటికి(5% ఉప్పు ద్రావణం) కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా 2,3 రోజులు వర్షాలు ఉన్నందున రైతులు వరి కోత తాత్కాలికంగా ఆపివేయాలని సూచించారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్లోనే ధాన్యం అమ్మాలని సూచించారు.ధాన్యంలో తేమ శాతం 17% మించి ఉండరాదని, ధాన్యం ఆరిన తర్వాత తాలు, మట్టి పెళ్ళాలు లేకుండా నాణ్యమైన వితానాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ అనిత, సెంటర్ ఇన్చార్జి అశోక్ రైతులు మాణిక్యం రెడ్డి, సాయిలు , నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## సెక్రిక్రేషన్ షెడ్‌ను పరిశీలించిన ఎంపీడీవో

**చిలప్ చేడ్,28అక్టోబర్ జనంసాక్షి :** మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ చందూరు గ్రామ పంచాయితీలో గల సెక్రిగ్గేషన్ షెడ్, కమ్యూనిటీ ప్లాంటేషన్ ను సందర్శించారు. ఎపిఓ శామ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యం, పాల్గొన్నారు.



## శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్

- డీఎస్పీ ప్రసన్నకుమార్



**టేక్మాల్, అక్టోబర్ 28 (జనం సాక్షి)**
శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణయే కార్డన్ సెర్చ్ ఉద్దేశమని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ తెలిపారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని పల్వంచ గ్రామంలో మంగళవారం తెల్లవారు జామున పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి వాహనాలను, వాటికి సంబంధించిన పత్రాలను తనిఖీ చేశారు. గ్రామంలో అక్రమ వాహనాలు, అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా ఉన్నారా అనే విషయాలను ఆరా తీశారు. డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రజల భద్రత మా మొదటి కర్తవ్యమని, కార్డన్ సెర్చ్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను గుర్తించి నేరాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. డ్రగ్స్, మత్తు పదార్థాల సరఫరా వంటి నేరాలపై కట్టుదిట్టమైన నిఘా ఉందన్నారు.ప్రజల్లో పోలీస్ పై విశ్వాసం పెంపొందించి, గ్రామాల్లో ప్రశాంత, భద్రతా వాతావరణం నెలకొల్పుతామని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ నిబద్ధతతో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి, ఎస్సై రాజేష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## రైతులు నష్టపోకుండా చూడాలి

తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు.రానున్న మూడు రోజుల పాటు అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. వరి ధాన్యం,పత్తి మొక్కజొన్నలు కొనుగోళ్ల నేపథ్యం ధాన్యం తడిసి రైతులకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

## స్కాలర్షిప్ ప్రభుత్వ బిక్ష కాదు విద్యార్థుల హక్కు



**- కల్వకుర్తి ఎబివిపి నగర కార్యదర్శి వంశీ గౌడ్**

**కల్వకుర్తి అక్టోబర్ 28(జనం సాక్షి)**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో కల్వకుర్తి కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ కోసం ధర్నా చేశారు.
విద్యార్థుల స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలకై ఎమ్మెల్యే స్పందించాలి అని కల్వకుర్తి ఏబీవీపీ నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ మాట్లాడుతూ ..విద్యారంగంలో మంచి మార్పులు తీసుకొస్తామని అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవతితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలుచేసుకుంటున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలందరూ ఈ స్కాలర్షిప్ విషయంలో స్పందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ ప్రశాంత్ యాదవ్, నగర సంయుక్త కార్యదర్శి హరి కృష్ణ, శివరాం, శ్రీకాంత్, మోహన్, కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## 5న ఎస్ఆర్ గార్డెన్‌లో యువతకు పోటీలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28(జనం సాక్షి):** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని యువతలోని ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఏటా యువజనోత్సవాలు నిర్వహి స్తోందని జిల్లా క్రీడలు యువజన శాఖా అధికారి వెంకటేష్ శెట్టి తెలిపారు. నారాయణ పేట పట్టణంలో నవంబర్ 5న ఎస్ఆర్ గార్డెన్‌లో యువతకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించే ఈ పోటీల్లో 15 ఏళ్ల నుంచి 29 సంవత్సరాల లోపు వయసున్న వారంతా పాల్గొనవచ్చనీ తెలిపారు. ఇక్కడ ప్రతిభ చాటితే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిం చేందుకు అవకాశం కల్పి స్తారన్నారు. పోటీల్లో పాల్గొనే వారు ఆయా జిల్లాల యువ జన, క్రీడల శాఖ కార్యాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జానపద నృత్యాల పోటీ అందులో పది మంది సభ్యులు తప్పనిసరిగా పాల్గొనాలనీ తెలిపారు. వీరు 15 నిమిషాల పాటు జానపద నృత్య ప్రదర్శన చేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రత్యక్షంగా పాడిన పాటలకు నృత్యం చేయాల్సి ఉంటుం దనీ తెలిపారు. ఈ బృందంలో జానపద పాటలు మాత్రమే పాడాలనీ 7 నిమి షాల వ్యవధి ఉంటుందనీ సూచించారు.ఇంకా కవితా రచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలో గంట వ్యవధిలో 500 పదాల్లో ఏదైనా ఒక సామాజిక అంశాన్ని కవిత్వంగా రాయాలనీ తెలిపారు.అలాగే పెయింటింగ్ పోటీలు ఉంటాయని ఒక్కో అభ్యర్థి ఒక పోస్టర్ వేయడా నికి అర్హులనీ నచ్చిన ఇతివృత్తంపై ఏ3 పేపర్పై 90 నిమిషాల వ్యవధిలో 'నషా ముక్త యువ' లేదా హెల్దీ లైఫ్ స్టైల్ అనే అంశా లపై పెయింటింగ్ వేయాల్సి ఉంటుందనీ సూచించారు. వక్తృత్వ పోటీలలో పాల్గొనే వారు ఎంపిక చేసిన అంశంపై హిందీ, ఇంగ్లీషులో మూడు నిమి షాలు మించ కుండా మాట్లాడాల్సి ఉంటుం దనీ తెలిపారు. జిల్లాలోని యువకులు అంద రు సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు.

# ప్రజల ఇబ్బందులు తొలగించి సత్వర పరిష్కారం చూపిస్తాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- టిడి గుట్ట ప్రాంతంలో పర్యటన





**మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 28 (జనం సాక్షి)**
మహబూబ్‌నగర్ పట్టణంలోని టిడి గుట్ట రైల్వే గేటు వద్ద మంగళవారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సంద ర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. భారత రైల్వే శాఖ డబుల్ లైన్ రైల్వే ట్రాక్ నిర్మాణం చేపట్టిన నేపథ్యంలో, రైల్వే శాఖ ప్రహరీగోడ (కాంపౌండ్ వాల్) నిర్మించింది. రైల్వే కాంపౌండ్ వాల్ ద్వారా రైల్వే ట్రాక్ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే తెలుసుకున్నారు. దీంతో ఎమ్మెల్యే మంగళవారం నాడు టిడి గుట్ట రైల్వే గేటు నుండి బోయపల్లి రైల్వే గేటు వరకు రైల్వే ట్రాక్ ప్రక్కన ఉన్న నివాస ప్రాంతాలను పరిశీలించారు. అక్కడి ప్రజలతో మాట్లాడి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రజలకు తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఇబ్బందు లను తొలగించేందుకు యుద్ధ ప్రాతిపదికన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ సిసి రోడ్ నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ పనులకు మొదటి ప్రాధాన్య తనిస్తూ, వెంటనే ప్రణాళికలు సిద్ధం చేసి, పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని పనులు నాణ్యతతో, శరవేగంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడమే తమ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిబాబా, సాదుల్లా, ఫక్కు ఖురేషి , దోమ పరమేశ్, సలీం, చర్ల శ్రీనివాసులు, మోయిజ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు రాషెద్ ఖాన్, ఖాజా పాషా, మునీర్, ఉమర్ పాల్గొన్నారు.



# ధ్యానం జీవితంలో భాగం కావాలి

**అదనపు కలెక్టర్ గంగ్వార్**

**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 28(జనంసాక్షి):**
ప్రతి ఒక్కరికి జీవితంలో ధ్యానం భాగం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ గదిలో జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సిబ్బందికి, ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు ఒక రోజు మెడిటేషన్ శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ సి రామచంద్ర మిషన్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ గద్దె ఆంజనేయులు ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ సంచిత్ గంగ్వార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గారు డాక్టర్ కే జయచంద్ర మోహన్ హాజరై మాట్లాడుతూ మెడిటేషన్ యొక్క ప్రాముఖ్యత, ఇది మన నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఆచరించడం వల్ల ఆరోగ్యం గా ఉండడానికి ఉపయోగపడు తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ప్రతి రోజు ఒక 10 నుండి 15 నిమిషాలు రిలాక్సేషన్ గా ఉండడం వల్ల సమ స్యలకు సమాధానం దొరుకుతుందని పని ఒత్తిడిని జయించి, కానీ పనులు కూడా చేసుకోవడానికి చాలా చక్కగా ఉపయోగపడుతుందని అన్నారు. అధికారులు యూపీహెచ్సీ వైద్యాధికారి, జిల్లాలోని ఆఫీసు సిబ్బంది ఇతర సిబ్బంది ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు పర్యవేక్షకులు పాల్గొన్నారు.



## పీఎం ధన్ ధాన్య కృషి యోజన వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాలి

శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ప్రణాళిక కంటే ముందుగా జిల్లాలో ప్రస్తుత స్థితిని నిర్ధారించడానికి ఒక బేస్‌లైన్ సర్వే చేపట్టాలన్నారు. ఇందులో 9 అంశాలు ఉంటాయని ఆమె తెలిపారు. రైతు ఉత్పత్తి దారుల సంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుకు దోహద పడుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. అయితే రెండు రోజుల్లో బేస్ లైన్ సర్వేతో కూడిన ప్రణాళికను సిద్ధం చేయాలని, అలాగే డాక్యుమెంటరీని కూడా రూపొందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆ పథకం నోడల్ అధికారి సాయి బాబా, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా మత్స్యశాఖ అధికారి రహమాన్, నాబార్డ్ జిల్లా మేనేజర్ షణ్ముఖ చారి, ఎల్ డి ఎం విజయ్ కుమార్, నీటిపారుదల శాఖ ఈ.ఈ. బ్రహ్మానందరెడ్డి, జిల్లా పంచా యతీ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రమణా రావు,పశుసంవర్ధక శాఖ అధికారి అనిరుద్, కేవీకే శాస్త్రవేత్తలు రాజేంద్ర కుమార్ రెడ్డి, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంకు కంప్యూటర్, సిపియు అందజేత

**చిలప్ చేడ్,28అక్టోబర్ జనంసాక్షి :** తార అంజిరెడ్డి సేవా సంస్థ ఆధ్వర్యంలో తాహసిల్దార్ ఆఫీసుకు కంప్యూటర్, సిపియు, మానిటర్‌లను సుమారు రూ.48 వేలతో తార విష్ణువర్ధన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సహదేవ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు పందరి, నాగరాజు తాసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అవినీతికి తావులేకుండా ప్రతి ఉద్యోగి ఉండాలి

అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు విజిలెన్స్ వారోత్స వాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. "విజిలెన్స్ - అందరి బాధ్యత" అనేది ఉద్యోగుల గుర్తించాలి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా సర్వీస్ లో చేరినప్పుడు కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం పనిచేయాల్సి ఉంటుంది. ప్రతి శాఖ ఉద్యోగి తన శాఖ పరిధిలో చేయాల్సిన సేవలు అందించాలని అన్నారు. ప్రజలకు సేవలు పొందే హక్కు ఉందని, ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు అవినీతి లేకుండా ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా సుపరిపాలన అందించాలని అన్నారు. జిల్లా కేంద్రం నుండి గ్రామం వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి మంచి సేవలు అందించాలని సూచిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికా రులు, కలెక్టరేట్ సిబ్బందితో విధి నిర్వహ ణలో నిజాయితీతో కూడిన సేవలను అందిం చడం, పారదర్శకతను పాటించడం, బాధ్యతా యుతంగా వ్యవహరించడం, ప్రభుత్వ సహాయం కోసం వచ్చే వారి హక్కులను కాపా డుతూ, న్యాయ సూత్రాలకు అనుగుణంగా సేవలను అందించడానికి కట్టుబడి ఉంటా మని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డి. ఆనంద్ కుమార్, ప్రాంతీయ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్ మెంట్ అధికారి, హైదరాబాద్ సిటీ 2 యూనిట్, విజిలెన్స్ డి.ఎస్.పి. శ్రీనివాస రావు, ఆర్.డి.ఓ నవీన్, విజిలెన్స్ తహశీల్దార్ రాజశేఖర్, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**చిలప్ చేడ్,28అక్టోబర్ జనంసాక్షి :** నూతనంగా ఎంపీడీవో బాధ్యతలను చేపట్టిన ప్రవీణ్ ను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు పాండరి, తారా విష్ణువర్ధన్ రెడ్డి. వారు మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు సహాయ సహకారాలతో మా పార్టీ తరపున అందుబాటులో ఉంటామని ఎంపీడీవోతో అన్నారు.

నేడు ఎస్ఎస్కే సమాజ్ ఆధ్వర్యంలో

## సహస్రార్జున జయంతి వేడుకలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 29న కార్తీక సప్తమి సహస్రార్జున జయంతి వేడుకలు స్థానిక ఎస్ ఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎస్ ఎస్ కె సమాజ్ పెద్దలు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఉత్సవాల్లో ఎస్ ఎస్ కే సమాజ్ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- రంగంపేట సొసైటీ చైర్మన్ ఆరోగ్య రమేష్ కుమార్**

**మెదక్, అక్టోబర్ 28 (జనం సాక్షి):**
ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రం సద్వినియోగం చేసుకుని రైతులు గిట్టుబాటు ధర పొందాలని డీసీఎంఎస్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు, రంగంపేట సహకార సంఘం అధ్యక్షులు అరిగె రమేష్ అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని పైతరలో రంగంపేట సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి నిర్ణయించిన తేమ శాతం ఉన్న ధాన్యాన్ని రైతులు తీసుకురావాలని ధాన్యం తుర్పార బడితే తరుగు ఉండదని అన్నారు. ఈ సందర్భంగా రైతులు ప్రతి ఏటా లారీల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సీజన్లో అయినా లారీల సమస్య తలెత్తకుండా రంగంపేట సహకార సంఘం పాలకవర్గం చర్యలు తీసుకోవా లని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మురళి గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, ఎల్లయ్య, సహకార సంఘం డైరెక్టర్ జీవన్, సహకార సంఘం సీఈవో నవీన్, సిబ్బంది బీరప్ప, దుర్గేష్,నరేష్, నాయకులు షాదుల్లా, బసారం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కృష్ణ, అక్టోబర్ 28 (జనం సాక్షి):** ఉమ్మడి మాగనూరు మండల మాజీ ఎంపీపీ ఎన్.శ్రీనివాస్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా గుడెబల్లూర్ గ్రామం టైరోడ్‌లో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన సంబరాలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ నాయకులు గుర్జాల్ రవి పాటిల్, శరణప్ప గౌడ, సోమ సంతోష్, హిందూపూర్ అధ్యక్షులు శంకర్ రెడ్డి గౌడ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, వెంకట్ రెడ్డి గౌడ గూడెబల్లూర్, హిందూపూర్ శంకర్ మడివాల్, పూజారి, అలంపల్లి వెంకటేష్, గుర్జాల్ హన్మేష్, శివప్ప, తదితరులు పాల్గొన్నారు.


## తేమ శాతంతో సంబంధం లేకుండా పత్తి కొనాలి

**మక్తల్, అక్టోబర్ 28 (జనంసాక్షి)**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల బాధలు అర్థం చేసుకొని తేమ శాతంతో సంబంధం లేకుండా పత్తి కొనాలని నరసింహ విజ్ఞప్తి చేశారు. నిన్న జిల్లాలోని సీసీఐ అధికారులు తేమ శాతం ఎక్కువ ఉంది అని పత్తి ట్రాక్టర్లను వాపసు పంపడం సరి అయినది కాదు అని అన్నారు. పత్తి అమ్ముటకు స్లాట్ బుక్ చేసుకొని క్యాన్సల్ చేయడం వలన ఇబ్బందులు వస్తున్నాయని, మూడు సార్లు ట్రై చేస్తే బ్లాక్ అవుతుందని రైతులు భయపడుతున్నారని తెలిపారు. అధిక వర్షాలు, చలి కారణంగా పత్తి పై టార్పాలిన్లు కప్పుకొని వచ్చిన కూడా తేమ శాతం ఎక్కువ వస్తుందని కావున సంబంధిత అధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రులు తగిన చర్యలు తీసుకొని తేమ శాతం అటు ఇటు ఉన్న కూడా కొనే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంవత్సరం పత్తి, వరి రైతుల పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉంది అని ఆవేదన వ్యక్తం చేశారు. పూత, పిందె దశలో అధిక వర్షాలు కురవడం వలన పత్తి దిగుబడి చాలా చాలా తగ్గిందని అన్నారు. రైతులు ధైర్యంగా పంటలు పండించాలి అంటే విత్తనాలు నాటిన నుండి పంటలు అమ్మే వరకు పంటలకు వాతావరణ బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ సౌకర్యం ఉంటే ఎవ్వరిని బ్రతిమిలాడే అవసరం రైతులకు ఉండదు అని అన్నారు.

## కృష్ణ ఎంపిడివోగా కిషోర్ కుమార్ బాధ్యతలు



**కృష్ణ, అక్టోబర్ 28 (జనం సాక్షి):** మండల పరిషత్ అభివృద్ధి అధికారికంగా ఎంపీడీవోగా కిషోర్ కుమార్ మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాలు ఎంపికై అధికారికంగా ఈ నెల 13న నియామక ఉత్తర్వులను తీసుకున్నారు అనంతరం శిక్షణ పూర్తి చేసుకొని మంగళవారం విధిలో చేరారు. నూతనంగా వీధుల్లో చేరిన ఎంపీడీవోను పంచాయతీ కార్యదర్శి స్వాగతం శాలువాతో సన్మానించి పూల బోక్కెలు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు, తదితరులు, నాయకులు పాల్గొన్నారు.

## పంటల కోతలు వాయిదా వేసుకోవాలి

**- వనపర్తి జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్**




**వనపర్తి బ్యూరో అక్టోబర్ 28 జనంసాక్షి**

వనపర్తి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని వనపర్తి జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు అన్నారు. ముఖ్యంగా వరిసాగు చేసిన రైతులు రాబోయే 2,3 రోజుల్లో కోతలు వాయిదా వేసుకోవాలన్నారు. ఇప్పటికే కోసిన పంటను సురక్షిత స్థలంలో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఉరుములు, పిడుగులు పడే అవకాశం ఉన్నందున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

బాటిల్లో పెట్రోల్ పోయకపోవడంతో..

# రైతులకు తిప్పలు








**రాజాపూర్, అక్టోబర్ 28(జనంసాక్షి) :** పెట్రోల్ బంక్‌లలో బాటిల్స్ లలో పెట్రోల్ పోయకూడదని, పోలీసుల నిబంధనలు అని పెట్రోల్ బంక్‌లలో నోటీసు బోర్డులు ఏర్పాటు చేయడం రైతులకు శాపంగా మారింది. రైతులు పంటలకు పిచికారీ చేసే స్ప్రేయర్‌ల నుండి, కలుపు నియంత్రణకు వాడే యంత్రాలు పెట్రోల్‌తో నడుస్తాయి. ఆయంత్రాలకు పెట్రోల్ కావాలటే బాటిల్లోనే పెట్రోల్ తీసుకొని వెళ్ళాలి. మరి బంక్‌లో పెట్రోల్ పోయకపోవడంతో రైతులు చాలా ఇబ్బంది పడుతున్నామని అంటున్నారు. రైతుల అవసరాలను గుర్తించి వారికి బాటిల్లో పెట్రోల్ పోయాలని రైతులు కోరుతున్నారు. పిచికారీ చేసే స్ప్రేయర్, గడ్డి కోసే బ్రష్ కట్టర్, పంటలు కలుపు తీసే పవర్ వీడర్ ఇవన్నీ పెట్రోల్‌తో నడిచే యంత్రాలు. వీటిని పెట్రోల్ బంక్ దగ్గరకు తీసుకొని వెళ్ళలేము, వ్యవసాయ పొలంలో రోజంతా చేసే పనికి సరిపడే పెట్రోల్ తీసుకొని పోవాలి. లేదంటే పని జరుగదు. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకొని రైతులకు బాటిల్లో పెట్రోల్ పోసే విధంగా బంక్ యజమానులకు అధికారులు సూచించాలని రైతులు కోరుతున్నారు.

# బాల్య వివాహాలు జరుగకుండా జాగ్రత్త

**- పెళ్లీ చేసేందుకు సన్నద్ధం అవుతున్నా, పెళ్లి కుదిర్చిన పెద్దలు, పూజారులు, కేసులు నమోదు చేయాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 28 జనంసాక్షి**

వనపర్తి జిల్లాలో బాల్యవివాహాలు జరగకుం డా అన్ని ముందస్తు జాగ్రత్తలు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌తో కలిసి జిల్లా స్థాయి బాలల పరిరక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు జిల్లా సంక్షేమ శాఖ సిబ్బందితో పాటు పోలీస్ అధికారులు, విద్యా, వైద్యం, సంక్షేమ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతినెల ప్రతి మండలము గ్రామంలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశాలు పకడ్బందీగా నిర్వహించాలని అందులో పూజారులను, కుల పెద్దలను, ప్రజలను పిలిపించి బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే అనర్థాలను వివరంగా చెప్పాలని, ఒకవేళ బాల్య వివాహాలు చేస్తే కేసు పెట్టీ తీసుకునే తదుపరి చర్యల పై అవగాహన కల్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అంగన్వాడి




కార్యకర్తలు, సూపర్వైజర్లు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పోలీస్, ఉపాధ్యాయులు, రెవెన్యూ తదితర సిబ్బంది బాల్య వివాహాలు అరికట్టడా నికి కలిసికట్టుగా పనిచేస్తే ఫలితాలు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా బడి మానేసిన అమ్మాయిల ను గుర్తించాలని వారితో ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు తప్పకుండా మాట్లాడి తిరిగి విద్యాలయాల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ బాల్య వివాహానికి సహకరించే ప్రతి ఒక్కరి పై కేసు నమోదు చేయడం జరుగుతుందనీ వారిని బైండోవర్ చేయనున్నట్లు తెలిపారు. మధ్యలో చదువు మానేసిన ప్రతి అమ్మాయిని గుర్తించి వారిని కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి విద్యాలయాల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం లో ఇప్పటి వరకు 36 బాల్య వివాహాలు జరుగకుండా ఆపి బాధ్యుల పై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, డీఎస్పీ వెంకటేశ్వర రావు, పి.డి. డీఆర్డీఓ ఉమా దేవి, డి.సి.పి. ఒ రాంబాబు, జిల్లా అధికారులు, సి.ఐ.లు , సి.డి.పి.ఒలు, సూపర్వైజర్లు, స్వచ్ఛంద సంస్థ నుండి చిన్నమ్మ థామస్, మహిళా సంఘాల అధ్యక్షులు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటో కాల్ పాటించకుండా కాంగ్రెస్ జపం చేస్తున్న అధికారులు

**- మార్కెట్ చైర్మన్ భర్త కొనుగోలు కేంద్రాన్ని ఎలా ప్రారంభిస్తారు..**

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి**

**మాగనూర్ అక్టోబర్ 28 (జనంసాక్షి)**

అధికారులు ప్రజా ప్రతినిధులకు అభివృద్ధి కార్యక్రమాలకు,ప్రారంభోత్సవాలకు కనీస సమాచారం ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ జపం చేస్తున్నారని మాగనూర్ మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కడుమూర్ ఎల్లారెడ్డి విమర్శించారు. మండలంలో ఇటీవల పత్తికొనుగోలు, వడ్లకొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ నాయ కులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. అధికారులు అధికార పార్టీకి పార్టీ నాయకులకు భయపడి కనీస ప్రోటోకాల్ పాటించకుండా కాంగ్రేస్ పార్టీ జపం చేస్తున్నరని అన్నారు. అధికారులు ఉమ్మడి మాగనూర్ కృష్ణ మండల పిఏసిఎస్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డికి కనీస



సమాచారం ఇవ్వకుండా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఫోటో కూడా పెట్టకుండ అవమానించారని అన్నారు. విండో అధ్యక్షుడు వెంకట్ రెడ్డి ఫోటో మార్కెట్ డైరెక్టర్ల తర్వాత పెట్టడం భావ్యమేనా ఇదేనా ప్రజా ప్రతినిధులకు మీరిచ్చే గౌరవం అని అధికారులను ప్రశ్నించారు. మార్కెట్ చేర్మెన్ భర్త మరియు పార్టీ అధ్యక్షులు ప్రారంభిస్తారా ఇదేనా కాంగ్రేస్ పార్టీ ప్రజాపాలన అని అన్నారు. కనీసం ప్రజా ప్రతినిధులకు గౌరవం ఇవ్వండి ప్రజలు హార్శిస్తారు ఇప్పటికే పల్లెలో ప్రజా ప్రతినిధులు లేరు ఉన్నవారికి గౌరవం ఇవ్వకుంటే ఎలా అని ప్రశ్నించారు,ఇప్పటికైనా అధికారులు అధికార పార్టీకి నాయకులకు వత్తాసు పలకడం మానీ మీ మీ విధులను సక్రమంగా నిర్వర్తించడం మంచిదని హితవు పలికారు.

# విజయవంతమైన రిసెర్చ్ మెథడాలజీ జాతీయ స్థాయి వర్క్‌షాప్

**ఈ వర్క్ షాపు విద్యార్థులకే కాక అధ్యాపకులకు కూడాఉపయోగపడుతుంది**

**ప్రిన్సిపల్ వర్క్ షాపు కన్వీనర్ డాక్టర్ పి రాములు**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 28(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ అటానమస్ కళాశాలలో ప్రిన్సిపల్ సెమినార్ కన్వీనర్ డాక్టర్ పి రాములు అధ్యక్షతన రీసెర్చ్ మెథడాలజీపై నిర్వహించిన ఒక్క రోజు జాతీయ స్థాయి వర్క్ షాప్ విజయవంతం అయ్యింది. ఈ వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిలుగా, రిసోర్స్ పర్సన్స్‌గా పాలమూరు యూనివర్సిటీలో కామర్స్ విభాగానికి చెందిన డాక్టర్ ఎం అనురాధ రెడ్డి, డాక్టర్ కె రాజకుమార్ లు హాజరయ్యారు. కార్యక్ర మంలో అనురాధ రెడ్డి కళాశాల గురించి వివరి స్తూ రాష్ట్ర స్థాయిలోనే పాలెం డిగ్రీ కళాశాలకు ఒక చరిత్ర ఉందని, అనేకమంది విద్యార్థులు ఈ కళాశాలలో చదివి గొప్ప పండితులు, మేధా వులుగా గొప్ప ఉద్యోగాల్లో స్థిర పడ్డారని తెలిపారు. కళాశాలను స్థాపించిన సుబ్రహ్మణ్యం శర్మ కష్టానికి ప్రతిఫలం అందించాలని సూచిం చారు. కావునా విద్యార్థులందరూ కళాశాలకు పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేయాలని కోరారు. చదివిస్తే ఉన్న మతి పోయింది అన్నట్టుగా కాకుండా కృషి తో పట్టుదలతో, ఇష్టంతో చదవాలని అప్పుడే



విజయం వరిస్తుందని వివరిం చారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రిసెర్చ్ మెథడాలజి పరిచయం చేస్తూ విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధనలో తమ మెలుకువలను మెరుగుపరుచుకోవాలంటే బోధ నా సామర్థ్యం పెంచుకునేందుకు బోధనా అభ్య సన లక్ష్యాలు, బోధనా సామర్థ్యం, భావ వ్యక్తీ కరణ, సబ్జెక్టు అంశాలపై పట్టు, సబ్జెక్టు, విశ్లేషణా సామర్థ్యాలు, ఎవాల్యుయేషన్, అండర్‌స్టాండింగ్ ఆఫ్ స్ట్రక్చర్ ఆర్గ్యుమెంట్స్, తర్కబద్ధ వైఖరి వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. డాక్టర్ కె రాజకుమార్ తమ ప్రజెంటేషన్ లో పరిశోధనలో ప్రాజెక్టు రిపోర్టును ప్రావిణ్యతతో ఏవిధంగా రూపకల్పన చేసుకోవాలో వివరించారు. పరిషోదనలో ముఖ్యమైన పద్ధతు లైన డేటా సేకరణ,విశ్లేషణ,అంచనా, మరియు సమస్య పరిష్కారం, భవిష్యత్తును అంచనా వేయడానికి విశ్లేషణ ఫలితాలను ఉపయోగించడం వంటి అంశాలను వివరించారు.

కార్యక్రమ ప్రారంభ ఉపన్యాసంలో కళాశాల ప్రిన్సిపల్, వర్క్ షాప్ కన్వీనర్ డాక్టర్ పి రాములు మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ విద్యార్థులకే కాక అధ్యాపకులకు కూడా చాలా ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ వర్క్ షాప్ లో నేరుగానే కాకుండా ఆన్ లైన్ లో తెలంగాణ రాష్ట్రంతో పాటు కర్ణాటక, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారని,ఆఫ్ లైన్ లో 146 మంది, ఆన్ లైన్ లో వివిధ రాష్ట్రాల నుండి 56 మంది మొత్తం 202 మంది పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు అధ్యాపక బృందంతో కలిసి వర్క్ షాప్ కు హాజరైన ముఖ్య అతిథులకు శాలువాలు కప్పి మెమెంటో లతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుష్మ, లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాసులు, అధ్యాపకులు నాగరాజు,శివ, రాధాకుమారి,స్వప్న, నాగలింగం, వెంకటేష్, రమేష్,ప్రవలిత, యాదగిరి,మనోజ్ కుమార్,ప్రకాష్ బాబు, జూనియర్ అసిస్టెంట్లు అక్బర్, కురుమయ్య, రికార్డ్ అసిస్టెంట్ బాలస్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రజలతో ఫెల్ట్ నీడ్స్ సేకరణ : కృష్ణ ఎస్సై



**కృష్ణ, అక్టోబర్ 28 (జనం సాక్షి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంలో పోలీసులు మండలం గుడేబల్లూర్ గ్రామ ప్రజలను కలుసుకొని ఫెల్ట్ నీడ్స్ (ప్రజల అవసరాలు, సమస్యలు, సూచనలు) గురించి తెలుసుకున్నారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, పోలీస్ సేవల మెరుగుదల దిశగా ప్రజల అభిప్రాయాలు సేకరించడం ద్వారా పోలీస్-ప్రజల మధ్య అనుబంధాన్ని మరింత బలపరచడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పోలీసులు గ్రామస్తులతో నేరుగా మాట్లాడి, వారి భద్రతా సమస్యలు, స్త్రీల భద్రత, సైబర్ నేరాల అవగాహన, ట్రాఫిక్ నియమాలపై చర్చించారు. ప్రజలు కూడా తమ ప్రాంతంలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అధికారులు ప్రజల సూచనలను శ్రద్ధగా విని, సంబంధిత విభాగాల ద్వారా పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కృష్ణ ఎస్ఐ ఎస్ ఎమ్ నవీద్ మాట్లాడుతూ... "అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారి ఆత్మస్ఫూర్తితో ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకోవడం, పోలీస్ సేవలను మరింత సద్వినియోగం చేసుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ ఐ సురేంద్రబాబు, చంద్రశేఖర్ పోలీసులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## 29న కేజీబీవీలో పోస్టుల భర్తీకి సర్టిఫికెట్ వెరిఫికేషన్

### - డిఇఓ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 28 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లాలో వివిధ కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న అకౌంటెంట్, ఏఎన్ఎం పోస్టులు భర్తీకి మెరిట్ జాబితా నుండి 1:3 నిష్పత్తి నుండి బుధవారం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు డిఈఓ రమేష్ కుమార్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కేజీబీవీలో 6 అకౌంటెంట్లు, 2 ఏఎన్ఎం,



యుఆర్ఎస్‌లో 1 అకౌంటెంట్ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. గతంలో నిర్వహించిన పరీక్షలో మిగిలిన అభ్యర్థులతో మెరిట్, రోస్టర్ ప్రకారం ఖాళీలు భర్తీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆమోదంతో నియమించనున్నట్లు తెలిపారు. ఎందుకు అనుగుణంగానే 1:3 పద్ధతిన సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం బుధవారం అక్టోబర్ 29న ఉదయం 10.30గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని డీఈవో రమేష్ కుమార్ సూచించారు. అభ్యర్థుల 1:3 నిష్పత్తి జాబితా వెబ్సైట్, కార్యాలయ నోటీస్ బోర్డుపై ప్రదర్శించినట్లు ఆయన పేర్కొన్నారు.

# తాసిల్దార్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**చారకొండ,అక్టోబర్ 28(జనంసాక్షి)**

మండల నూతన తహసీల్దార్‌గా నియమితులైన ఉమ ను చారకొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించేం దుకు కృషి చేయాలని పార్టీ నాయకులు తహసీల్దార్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సవారి జంగయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ గజ్జె యాదయ్య గౌడ్,మాజీ ఉప సర్పంచ్ రాణి నరేందర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ గుండె కొండలయ్య, సీనియర్ నాయకులు కలగొని నారయ్య, గుండెవెంకటయ్య,అర్జునయ్య తదితరులు ఉన్నారు.



## వరి ధాన్యం కోయడంలో శిక్షణ

**వీపనగండ్ల, అక్టోబర్ 28 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో యాసంగి వరి కోత ధాన్యాన్ని మిషన్ల ద్వారా కోయడంలో డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ వరి పంట పూర్తి పక్వానికి వచ్చిన తర్వాతనే కోతలు కొనసాగిం చాలని రైతులకు డ్రైవర్లకు సలహా ఇచ్చారు. వరి కోత మిషన్ ఉపయోగించే సమయంలో బ్లోయర్లు ఉంచాలని, కోత మిషన్ ను ను ఆర్పిఎం 19-20 మధ్యలో ఉంచాలని సలహా ఇచ్చారు. కోత మిషన్ యొక్క ఏ2 బి1 ఉంచి కోతన ప్రారంభించాలని అన్నారు. వ్యవసాయ అధికారులు సూచించిన ప్రకారము వరి కోత మిషన్‌ను ఉపయోగించి వరి ధాన్యాన్ని కోస్తే విత్తనం పూర్తిగా యంత్రం లోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, వరి కోత మిష వరి కోత మిషన్ యజమానులు పాల్గొన్నారు.

## 30న విద్యాసంస్థల బంద్



**నారాయణపేట అక్టోబర్ 28(జనం సాక్షి):** ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయక పోవడాన్ని నిరసిస్తూ ఈ నెల30న రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం బకాయిపడిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల మొత్తాన్ని విడుదల చేయాలని అక్టోబ రు 30న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు బంద్ కు సంబంధిం చిన వాల్ పోస్టర్లను నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విడుదల చేశారు. నారా యణపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న కళాశాలల యాజమాన్యాలు సహకరి ంచాలని, విద్యార్థులు బందులో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దామరగిద్ద మండల్ కార్యదర్శి మహేష్ యాదవ్ జిల్లా కమిటీ మెంబర్ వెంకటేష్. విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# 30 నుండి శ్రీ వీరభద్రేశ్వర ఆలయంలో సప్తహ భజనలు

**మల్దకల్ అక్టోబర్ 28 (జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంఅమరవాయి గ్రామం లో ఉన్న శ్రీ వీరభద్రేశ్వర ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా కార్తీక సప్తాహ భజనలు, ప్రవచనాలు 7 రోజుల పాటు నిర్విరామంగా నిర్వహిస్తున్నట్లు వీరభద్రుని పూజారులు తమ్మలి వీరన్న,తమ్మలి భాస్కర్‌లు తెలిపారు. కావున గ్రామ ప్రజలు,భక్తాదులు అధిక సంఖ్యలో 7 రోజులు ఈ నెల 30 వ తేది నుండి నవంబర్ 5 వ తేది వరకు సూచి శుభ్రతతో




దేవాలయంలో దర్శనం కావించుకుని కార్తీక పురాణ మహిమను విని తరించి పునీతులు కావాల్సింది ఆలయ పూజార్లు తెలిపారు. ఈ సప్తాహ భజన కార్యక్రమాలు,కార్తీక మాస విశిష్టత ప్రవచనాలు అన్నికూడా హిందూ ధర్మ ప్రచార పరిషత్ టీటీడీవారి ఆధ్వర్యంలో జరుగుతాయని వారు తెలిపారు.



## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే విజయుడు

**మానవపాడు, అక్టోబర్ 28 (జనం సాక్షి)**
మానవపాడు మండల కేంద్రానికి చెందిన జగన్ మోహన్ నాయుడు కుమార్తె అపర్ణ రామ్ చరణ్ తేజల వివాహ కార్యక్రమానికి మంగళవారం మానవపాడు లోని టీటీడీ కల్యాణ మండపంలో నందు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువజన నాయకులు ఆర్ కిషోర్, గొల్ల వెంకటరాముడు, రఘు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, డాక్టర్ హుస్సేన్, కాంట్రాక్ట్ నాగన్న, మాజీ సర్పంచ్ గోకులపాడు నరసింహులు, మానపాడి వదిన నాయకుడు పరమేష్ నాయుడు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## కోతుల పట్టడానికి రిక్రియేషన్ క్లబ్ విరాళం



**వెల్దండ అక్టోబర్ 28 (జనంసాక్షి) :**
వెల్దండ మండల కేంద్రంలోని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కోతులు విద్యార్థులు స్కూలుకు వెళుతున్న క్రమంలో విద్యార్థుల పైకి కోతులు ఎగబడుతున్నావి విద్యార్థులు స్కూల్‌కు వెళ్లాలంటే భయపడుతున్నారు ఇంటి ఆవరణంలో కూర్చున్న ఇంటి పైనుంచి వచ్చి వృద్ధులపై దాడి చేయడం ఇండ్లలో చొరబడి ఇంటిలో ఉన్న నిత్యంతర సరుకులను ఎత్తుకెళ్లడం వెల్దండ ప్రజలు చాలా ఇబ్బందుల గురవుతున్న విషయం తెలుసుకున్న వెల్దండ రిక్రియేషన్ క్లబ్ సభ్యులు వెల్దండ మండల కేంద్రం నుండి కోతులను పట్టుకొని దూరపు ప్రాంతపు అడవులలో వదిలేయడం కోసం 50 వేల రూపాయలు విరాళంగా రిక్రియేషన్ క్లబ్ సభ్యులు ఎన్నం వెంకట్ రమణ రెడ్డి రమేష్ రెడ్డి బాలకృష్ణ గౌడ్ వెంకటయ్య గౌడ్ గ్రామ పెద్దలకు యువకులకు అందజేశారు కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ఎండి రషీద్ మట్ట విష్ణు గౌడ్ రామకృష్ణ శ్రీనివాస్ రెడ్డి రామకృష్ణ మట్ట శేఖర్ గౌడ్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పథకాలకు దరఖాస్తు చేసుకోండి

**- జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి నుషిత**

**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 28 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ మైనారిటీల స్వయం ఉపాధి వ్యాపారాల కొరకు ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన, రేవంతన్నా కా సహారా మిస్కీన్‌ల కోసం రెండు కొత్త పథకాలను ప్రారంభించాయి. ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను నవంబర్ 5 వ తేదీ వరకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని, ఇతర వివరములకు 7013032567 నెంబర్ ను సంప్రదించవలసిందిగా జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి నుషిత ఈ ప్రకటన ద్వారా తెలిపారు.

## వైద్య విద్యార్థికి మన్నె జీవన్ రెడ్డి ఆర్థిక చేయుత

**మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 28(జనం సాక్షి):** నిరుపేద వైద్య విద్యార్థికి ప్రముఖ పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ నాయకులు మన్నె జీవన్ రెడ్డి ఆర్థికంగా అండగా నిలిచారు. మహబూబ్నగర్ రూరల్ మండలం మాచన్ పల్లి తండాకు చెందిన కడావత్ రాజేశ్వరి ఎంతో కష్టపడి చదివి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ లో సీటు సాధించింది. ఆమె కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న దృష్ట్యా కాంగ్రెస్ నాయకులు మన జీవన్ రెడ్డి ఆర్థికంగా చేయూత అందించారు. కళాశాల ఫీజు రూ. లక్ష 35వేలు ను ఆన్ లైన్ లో విద్యార్థికి పంపించారు. ఈ సందర్భంగా మన్నే జీవన్ రెడ్డికి రాజేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో మన్నే జీవన్ రెడ్డి ఎంతోమందికి వైద్య చికిత్సల కోసం, విద్యార్థుల ఫీజుల కోసం ఆర్థిక సాయం అందజేశారు. ఎవరికైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి వచ్చిన వెంటనే ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు మన్నే జీవన్ రెడ్డి.

# ఘనంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జన్మదిన వేడుకలు







**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 28(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తూ,ప్రజల మనసును గెలుచుకున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఐ.ఏ.ఎస్ మంగళవారం పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కలెక్టర్ జన్మదిన సందర్భంగా అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం ఆధ్వర్యంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కు పూల బోకే మరియు స్వీట్ ను కలెక్టర్‌కు అందజేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ సతీమణి పల్లవి, కుమారుడు ఋగ్వేద్ సమక్షంలో కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, పాత్రికేయులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, తదితరులు కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలుపుతున్న సందర్భంగా వివిధ అధికారుల నుండి వెలువడిన మాటలు ఇవి...మీ చిరునవ్వు, అలుపెరగని సేవాభావం,వినమ్ర ప్రవర్తన, పాలనా యంత్రాంగానికి గౌరవాన్ని చేకూర్చిన నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నాయి. నైతిక విలువలు, ప్రజాసేవ పట్ల మీ నిబద్ధత జిల్లా పరిపాలనకు స్ఫూర్తిదాయకంగా మారింది. వైద్య ఆరోగ్యం, విద్యాభివృద్ధి, ప్రజల సంక్షేమం పట్ల మీరు చూపుతున్న అచంచల తపన, పట్టుదల నాగర్ కర్నూల్ జిల్లా చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతాయి. ఈ పుణ్యదినం సందర్భంగా,మీ ఆశయాలు ఆకాశానికంటే ఎత్తుగా నెరవేరాలని, జిల్లా అభివృద్ధికి మరింత విజయాలు సాధించాలని, శ్రీశైలం మల్లన్న స్వామి, భ్రమరాంబిక అమ్మవారి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ మీతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. ఈ సంవత్సరం తమరి గుండెల నిండా బాధ ఉన్న జిల్లా అభివృద్ధి వైపే పయనిస్తున్న తమరి ఆలోచనలు అధికారులందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న తమరికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

### కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి

శాసనమండలి సభ్యులు కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌ని చాంబర్లో కలిసి పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. నాగర్ కర్నూల్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి జిల్లాలో ఆకస్మిక పర్యటనలు చేపట్టి విద్యా, వైద్యం సేవలు ప్రజలకు మరింత నాణ్యతగా అందేలా కలెక్టర్ బాదావత్ సంతోష్ కృషి ఎనలేనిదని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందేలా కృషి చేస్తూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసేలా కృషి చేస్తున్నందుకు అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని నిజమైన అర్హులందరికీ అందించేందుకు మరింతగా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

# గంజాయి డ్రగ్స్‌కు బానిస కావొద్దు



**- ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ**

**చారకొండ,అక్టోబర్ 28(జనంసాక్షి)**
ఎంజాయ్ పేరుతో గంజాయికి బానిస కావద్దని తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ అన్నారు. తెలంగాణ భాష సంస్కృతి శాఖ సౌజన్యంతో తెలంగాణ ప్రజానాట్య మండలి బస్సు కళాజాత మంగళవారం మండల కేంద్రానికి చేరుకుంది. గంజాయి, డ్రగ్స్,ముత్తు పదార్థాలపై కళాజాత బృందం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పల్లె నరసింహ మాట్లాడుతూ పట్టణం, గ్రామాల్లో హెూదా గంజాయి,డ్రగ్స్,మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ ఆరోగ్యా లను నాశనం చేసుకొని కన్న తల్లిదండ్రులకు కన్నీటిని మిగిలిస్తూ కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని అన్నారు. యువత మత్తుకు బానిసలు కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అవరోధించాలని అన్నా రు. అనంతరం తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ కొలహా మండలి సభ్యులుగా ఎన్నికైన పల్లె నర్సింహను సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బలరాం గౌడ్,డిసిసి ప్రధాన కార్యదర్శి మహేందర్, సిపిఐ మండల కార్యదర్శి ఏ సారపు అశోక్ గౌడ్,డాక్టర్ చిలువేరు సత్యం, భూత్పూర్ శంకరయ్య,జెసిబి వెంకటయ్య గౌడ్,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు గోరేటి శివ,లక్ష్మయ్య గౌడ్,గుండె శివ గౌడ్,చింతపల్లి అశోక్ గౌడ్,పసుల శీను,వెంకట్ రెడ్డి,గజ్జ కొండలు గౌడ్,కళాజాత బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## తడిసిన ధాన్యం పత్తి అమ్మకానికి తీసుకురావద్దు

**- తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండండి**
**- మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి**

**నారాయణపేట అక్టోబర్ 28(జనం సాక్షి):**
తడిసిన పత్తి,వరి ధాన్యం అమ్మకానికి తీసుకురావద్దని ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి సూచన మేరకు నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆర్ సదా శివారెడ్డి ఒక ప్రకటనలో రైతులకు సూచిం చారు. పత్తి రైతులు భీకార తుఫాన్ మోంథా ఉండడంతో పత్తి అమ్మడానికి తీసుకువచ్చే రైతులు తడిస్తే తేకండి కనీసం దాన్ని మాయిశ్చర్ తేమశాతం 8 నుండి 12 మధ్యలో ఉంటేనే తీసుకురావాలని తెలిపారు. వానలు, చలితో పత్తిలో తేమ శాతం 20 పైగా వస్తుందనిబ్ మాయి శ్చర్ 8శాతం ఉంటేనే మద్దతు ధర రూ.8110 ఇస్తామని సీసీఐ అధికారులు చెబుతున్నారని తెలిపారు. తేమ 12శాతం మించకుండా ఉంటేనే కొంటారని అన్నారు. రైతులు పత్తి ఏరిన తర్వాత అరపెట్టి తీసుకొని రావాలని తెలిపారు.వడ్ల కొనుగోళ్లలోనూ తేమ శాతం ఎక్కువ వస్తుందని .రైతులు అమ్మ డానికి తెచ్చి ఇబ్బందులు పడొద్దని తెలిపారు. ఎఫ్‌సిఐ నిబంధనల ప్రకారం వడ్లు 17శాతం లోపు తేమ ఉంటేనే ఖరీదు చేస్తారనీ, పత్తిలో తేమ ఎక్కువ ఉన్న అమ్మ డానికి తెచ్చి ఇప్పటికే రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. నారాయణపేట జిల్లాలో కూడా తుఫాన్ ప్రభావం ఐదు రోజులు ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించిందనీ ఏల్లో హలర్ట్ జారి చేసిందనీ తెలిపారు. రైతులు బయ భ్రాంతులు చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ సూచించారు. వర్షాలు తగ్గుముఖం పడ్డాక పత్తిని అర బెట్టి, ధాన్యం తీసుకురావాలని సూచించారు.



# స్వదేశీ వాడకంతోనే చేనేతకు ఆసరా..

కోటకొండ చేనేతకు జాతీయస్థాయిలో గుర్తింపునకు కృషి

బిజెపి జాతీయ పూర్వ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు

కోటకొండ చీరలను పరిశీలించిన కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

స్టార్ హీరోయిన్లతో ప్రచారానికి ప్లాన్

చేనేత అనేది అద్భుతమైన కళ" అని కితాబు..!

కోటకొండ పంచలు తయారుచేసి విస్తృత ప్రచారం చేద్దాం

మహిళల మనసు గెలుచుకునే కోటకొండ చీరలు అద్భుతం..!



**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్(జనం సాక్షి):** చేనేత వృత్తి అద్భుతమని, అది ఒక కళ అని భారతీయ జనతా పార్టీ జాతీయ పూర్వ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు అభిప్రాయపడ్డారు. కోటకొండ చేనేత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు పాటుపడతానని పేర్కొన్నారు. కోటకొండ చేనేత కార్మికు ల కళ అత్యద్భుతమని ప్రశంసించారు. ఇక్కడ తయారు చేసిన చేనేత వస్త్రాల కు జాతీయస్థాయిలో ప్రచారం తీసుకువచ్చేందుకు పని చేద్దామన్నారు. కోటకొండలో పంచలు తయారుచేసి విక్రయించాలని సూచించారు.ఆ పం చలకు కోటకొండ బ్రాండ్ తీసుకురావాలన్నారు. ప్రస్తుతం స్వదేశీకి అద్భుత మైన ఆదరణ లభిస్తుందని.. దానిని కోటకొండ చేనేత అందిపుచ్చుకోవాల న్నారు. రాష్ట్రంలో పేరుగాంచిన వివిధ ప్రాంతాల మాదిరే, కోటకొండ అనేది ఒక బ్రాండ్ గా తయారు కావాలని ఆయన పేర్కొన్నారు. మురళీధర్ రావు తో పాటు కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతి కుమార్ ,భారతీయ జనతా పార్టీ దేవరకద్ర నియోజకవర్గ నాయకు లు ఎగ్గని నర్సింలు మంగళవారం నారాయణపేట జిల్లా కోటకొండ గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నారాయణపేట జిల్లా పూర్వ అధ్యక్షులు పగుడాకుల శ్రీనివాసులు ఇంట్లో చేనేత వస్త్రాలు, పట్టుచీరలను వారు పరిశీలించారు. గద్వాల్, పైతాన్, సికో, తదితర రకాల పట్టు చీరలను వారు చూశారు.అత్యద్భుతమైన డిజైన్లు, ఆకర్షించే రంగుల చీరలు మహిళల మనసును గెలుచుకుంటాయని కితాబిచ్చారు. ఇంతటి ప్రతిభగల కార్మికులకు ప్రభుత్వం చేదోడువాదోడుగా ఉండాలని అభిప్రాయపడ్డారు. అయితే స్వయంగా తయారు చేసే చీరలకు సినిమా స్టార్ లతో ప్రచారం చేద్దామ న్నారు. ప్రముఖ నటీమణులు హేమామాలిని, కుష్బూ వంటి తదితర ప్రముఖ హీరోయిన్లతో ఒక మారథాన్ నిర్వహిద్దా మని చెప్పారు. కోటకొండ లో , హైదరాబాదులో షో ఏర్పాటు చేద్దామని మురళీధర్ రావు సూచించారు. అందుకు ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి స్పందిస్తూ.. పెద్దపెద్ద స్టార్లను ఒప్పించి, ప్రచారం చేయించే బాధ్యత మీరే తీసుకోవాలని మురళీధర్ రావు కి చెప్పారు. దీంతో ప్రచార బాధ్యతలు నేనే నిర్వహిస్తానని మురళీధర్ రావు బదులిచ్చారు. చేనేత కళను కాపాడుకో వాలని పేర్కొన్నారు. ఖరీదైన కార్పొరేట్ వస్తువుల కంటే కూడా, చేనేత వస్త్రాలు భారతీయ ఆత్మను ప్రతిబింబి స్తాయని వారు అభిప్రాయపడ్డారు. స్వదేశీనీ ఆదరిం చడం.. చేనేతను అక్కున చేర్చుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఆర్థికంగా స్థిరపడిన వాళ్ళందరూ కూడా చేనేతను ఆదరించాలని సూచించారు. గ్రామానికి వచ్చిన ప్రముఖులను పగడాకుల శ్రీనివాసులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంగలి సిద్దు, పగుడాకుల రవి, చెవుల కృష్ణయ్య, ఎంగలి నవీన్, ఎంగలి సురేందర్, బొక్కి సాయిలు, కొత్తపల్లి తిరుపతి యాదవ్, కమ్మరి వెంకటేష్, కంచే కుమార్, వేపూరు రవి, వేపూరు కాంత్ రెడ్డి, కమ్మరి మహేష్, చుక్క గోవిందు, చర్లపల్లి ఆంజనేయులు, చెవుల రవికుమార్ బీడీల లక్ష్మణ్, కుందేళ్ళ లక్ష్మయ్య, గుండెగారి లక్ష్మయ్య, గుండెగారి శ్రీనివాసులు, చుక్క ఆశప్ప పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు



– నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 28 (జనంసాక్షి):** ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. ఇసుక తవ్వకం, రవాణా పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరగాలి, ఎక్కడా అవకతవకలు చోటు చేసుకోరాదని, జిల్లాలో ఎక్కడైనా అక్రమ ఇసుక రవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. నాగర్ కర్నూల్ జిల్లాలో స్థానిక అవసరాల మేరకు ఇసుక వినియోగం పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరగాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ పి. అమరేందర్‌తో కలిసి జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉప్పునుంతల మండలం దాసర్లపల్లి గ్రామంలో ఉన్న రెండు ఇసుక రీచ్‌లకు సంబంధించి అధికారులు సమర్పించిన నివేదికలను కలెక్టర్ సవివరంగా పరిశీలించారు. తిమ్మాజిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీచ్‌లను కొనసాగించాలన్న ప్రతిపాదనలను కూడా ఆయన పరిశీలించారు. ఇసుక సరఫరా సమయానికి జరగడానికి ప్రతి మండలంలో అందుబాటులో ఉన్న రీచ్‌లను సక్రమంగా నిర్వహిం చాలని ఆయన సూచించారు. ఇసుక రవాణా పూర్తిగా ఆన్‌లైన్ విధానం ద్వారానే అనుమతించాలనీ, ఎన్ని టిప్పర్లు ఏ ప్రాంతానికి ఇసుకను తరలిస్తున్నాయో వివరాలు స్పష్టంగా నమోదు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా అనుమతులు ఇవ్వడం వలన పారదర్శకత పెరుగుతుందని, అక్రమ రవాణా తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. ఇసుక రవాణా వ్యవస్థ నియంత్రణలో ఉండాలని, ప్రజలకు అవసరమైన ఇసుక సులభంగా అందుబాటులో ఉండేలా అధికారులు చూడాలని సూచించారు. ఎక్కడా అక్రమ రవాణా జరగకుండా పర్యవేక్షణ బలపరచాలని, ప్రతి టిప్పర్ కదలికపై సిస్టమ్ ద్వారా పర్యవేక్షణ ఉండాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఇసుక వినియోగం పారదర్శకంగా సాగితే అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో జిల్లా మైనింగ్ అధికారి వెంకటరమణ, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి మురళి, జిల్లా భూగర్భ జల శాఖ అధికారిని దివ్య జ్యోతి, టీజీఎండిసి మేనేజర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి నిర్మూలన లక్ష్యంగా పారదర్శక పాలన

- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

- విజిలెన్స్ అవగాహన వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 28 (జనంసాక్షి):** **అవినీతికి తావు లేకుండా పారదర్శకతతో కూడిన** సమర్థ పాలనే లక్ష్యంగా ముందుకు పోతున్నామని, ప్రజలకు చేరువై ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి నీతి నిజాయితీగా ఉంటూ, ప్రజలకు పారదర్శకత జవాబుదారీతనంతో ఉండాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ సూచించారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టరేట్ జిల్లా అధికారులు, కార్యాలయాల సిబ్బందికి ప్రధాన సమావేశ మందిరంలో విజిలెన్స్ అవగాహన వారోత్స వాలను పురస్కరించుకొని సత్యనిష్ఠ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ సమగ్రత, అవినీతి నిర్మూలన, లంచం ఇవ్వ చూపడం, తీసుకోవడం నేరం వంటి అంశాలపై అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి నవంబరు 2వ తేదీ వరకు కల్చర్ ఆఫ్ ఇంటెగ్రిటీ ఫర్ నేషన్స్ ప్రాస్పర్టీ అనే థీమ్‌తో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పబ్లిక్‌లో అవినీతి నిర్మూలనపై క్విజ్ పోటీలు, వాక్‌థాన్‌లు, మారథాన్‌లు, వీధి నాటకాలు, గ్రామసభలు నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సమగ్రత, పారదర్శకత జవాబుదారీతనాన్ని విధిగా విధుల్లో అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రజలకు మరింత చేరువై ప్రజల నమ్మకాన్ని మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన పనిలో నిజాయితీగా ఉంటూ, ప్రజలకు నిస్వార్థ సేవలు అందించేందుకు కృషి చేయాలని కలెక్టరు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అవినీతిని నిరోధించడంలో పౌరులందరూ భాగస్వాములు కావాలని ప్రోత్సహించడం, సమగ్రత, పారదర్శకత మరియు జవాబుదారీతనం యొక్క సంస్కృతిని బలోపేతం చేయడం దీని ప్రధాన లక్ష్యం గా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం అక్టోబర్ 27 వ తేదీ నుండి నవంబర్ 2వ తేదీ వరకు నిర్వహించే విజిలెన్స్ అవగాహన వారోత్సవాల పోస్టర్ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, విజిలెన్స్ అధికారులు విజిలెన్స్ ఇన్స్పెక్టర్ ఏ సురేందర్ రెడ్డి, కే విజయ్ కుమార్ ఏడి అగ్రికల్చర్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, రవాణా శాఖ ఇన్స్పెక్టర్ అవినాష్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట భద్రత

**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 28 (జనం సాక్షి)** ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల ఈవీఎం గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబ ంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌తో పాటు భద్రత నిర్వహణను పరిశీలిం చారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్ పాల్గొన్నారు.



# బ్యాంకు గ్యారంటీలు ఇచ్చిన మిల్లర్లకే ధాన్యం కేటాయింపు

- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్

వనపర్తి బ్యూరో అక్టోబర్ 28 (జనంసాక్షి)

రాబోయే వారం రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, బ్యాంకు గ్యారంటీలు ఇచ్చిన మిల్లర్లకే ధాన్యం కేటాయింపులు చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లో ని సమావేశం మందిరంలో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహిం చారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వారం రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రా లకు వచ్చే అవకాశం ఉందని, బ్యాంకు గ్యార ంటీలు ఇచ్చిన మిల్లర్లకే ధాన్యం కేటాయింపులు చేయడం జరుగుతుందని అన్నారు. గత సీజన్లలో ఆయా మిల్లర్లు వారు పూర్తి చేసిన సీఎంఆర్‌కు అనుగుణంగా నిబంధనల ప్రకారమే బ్యాంకు గ్యారంటీలు



ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. లేని పక్షంలో కొత్త ధాన్యం కేటాయించడం జరగదని తెలిపారు. ఈ సారి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నామని, 80 శాతం సన్న ధాన్యమే రాబోతుందని చెప్పారు. ఈ సారి ఎఫ్ ఏ క్యూ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కాబట్టి, ధాన్యం కేటాయింపులు పొందడానికి మిల్లర్లు గతంలో ఉన్న పెండింగ్ పూర్తి చేసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డీఎం జగన్, ఇతర అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆర్థిక వనరుకు ఆయిల్‌పామ్ పంట సాగు

జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్

గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 28 (జనం సాక్షి)

ప్రస్తుతం ఏ పంట సాగు చేసినా రైతుకు పెట్టుబడి భారం అవుతున్నదని ఆయిల్‌పామ్ సాగు వైపు రైతాంగం మళ్లితే తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని పొందే అవకాశం ఉంటుందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్ అన్నారు. అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్య లో ఉద్యాన శాఖ, తెలంగాణ ఆయిల్ ఫెడ్ సౌజన్యంతో పట్టణంలోని రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు జరిగింది. సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి అక్బర్ మాట్లాడుతూ రైతులకు వ్యవసా యమే పెద్ద గుదిబండ అవుతున్న తరుణంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే పంటలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిచారించా యన్నారు. ఈ పంట సాగు వల్ల క్రిమిసంహారక మందుల వినియోగం 90 శాతం పైనే తగ్గిపోతుందని, దాంతో వాతావరణ కాలుష్యం భూసారం తగ్గిపోవడం వంటి అనేక అవరోధాలు తొలగిపోతాయన్నారు. జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో పామ్ ఆయిల్ దిగుమతి కోసం ఏటా 70 వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ప్రభుత్వం వెచ్చిస్తుందని, ఆ ఖర్చును ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు పెద్ద ఎత్తున రైతులకు సబ్సిడీ అందిస్తే,తక్కువ పెట్టుబడితో ఎక్కువ లబ్ధి పొందే అవకాశాలు ఉన్నాయనే ఉద్దేశంతో రైతులను ఆ దిశగా కార్యోన్ముఖులను చేస్తున్నదన్నారు. సహకార సంఘాల ద్వారానే రైతుల సమీకరణ,మంచి కార్యాచరణ ఉంటుందనే ఉద్దేశంతో ప్రభుత్వం పాక్స్ ల ద్వారా ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు





అవగాహన పెంచేందుకు ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీ ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ శివనాగిరెడ్డి ఆర్టికల్చర్ ఆఫీసర్లు మహేష్,రాజశేఖర్ మండల వ్యవసాయ అధికారి జనార్దన్,ఫీల్డ్ ఆఫీసర్లు అశోక్ రెడ్డి, మంజునాథ్, మేఘ రెడ్డి, శివకుమార్,శశిధర్, సింగిల్ విండో కార్యదర్శి మల్లేష్,సిబ్బంది జీవన్, శ్రీనివాస్,మహేష్ వివిధ గ్రామాల నుంచి 200 మంది రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదల నివారణకు విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీలు

- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 28 (జనం సాక్షి)

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకి విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీల ఏర్పాటును ఏర్పాటు చెయ్యాలని, ప్రతి స్టేషన్ హౌస్ ఆఫీసర్ కూడా పిటిషన్ ఎంక్వైరీలో భాగంగా గ్రామాలకు వెళ్లాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదే శించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో నిబద్ధతను కలిగి ఉండాలని, పక్షపాతం లేకుండా సమానత్వం పాటించాలని, బాధితులందరినీ ఒకే విధంగా చూడాలని అందరికీ న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్, సస్పెక్ట్ షీటర్స్ గురించి ఆరా తీసి,వారిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఉండాలని, వారి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి,కేసులలో




త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ప్రతి కేసులోనూ ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఫైల్ అప్డేట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజలలో అవగాహన తీసుకొని వచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు.రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేలా ఎన్ హెచ్ 44 ను కవర్ చేస్తున్న పోలీస్ స్టేషన్ లు అన్ని విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గద్వాల డీఎస్పీ. మొగిలయ్య, ఎస్.బి ఇన్స్పెక్టర్ రవి, సిఐ గద్వాల్ శ్రీను ,సిఐ అలంపూర్ రవి బాబు, సిఐ శాంతినగర్ టాటా బాబు,అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, డిసిఆర్బి ఎస్సై బి. స్వాతి, ఐటీ కోర్ ఎస్సై సుకూర్, డిసిఆర్బి, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.






# మృతుల కుటుంబాలను పరామర్శించిన మహిపాల్ రెడ్డి

తూప్రాన్ అక్టోబర్ 28( జనం సాక్షి):

అనారోగ్యంతో మరణించిన కుటుంబాలను రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మైపాల్ రెడ్డి కుటుంబాలను పరామర్శించారు. మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో మరణించిన కేతి మైళ్ళ బాబు గారి కుటుంబ సభ్యులను ఎలిమే యాదయ్య గారి కుటుంబ సభ్యులను కల్లకల్ గ్రామానికి చెందిన గంగిడి మల్లారెడ్డి గారి తల్లి గంగిడి లలితమ్మమరణించి నందు నవారి కుటుంబ సభ్యులను, అగ్రహారం గ్రామానికి చెందిన పోతరాజు ఎల్లయ్య మరణించినందున వారి కుటుంబ సభ్యులను, యావపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తల్లి శకుంతలమ్మ మరణించినందున వారి కుటుంబ సభ్యులను మనోహరాబాద్ గ్రామానికి చెందిన సఫాయి కార్మికురాలు పోచమ్మ మరణించినందున వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పరామర్శించారు. తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి తో పాటు టీం సిఎంఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిలప్ చేడ్ పిఎస్‌ను సందర్శించిన నర్సాపూర్ సిఐ




చిలప్ చేడ్,28అక్టోబర్ జనంసాక్షి : నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి చిలప్ చేడ్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పీఎస్‌లో నిర్వహించబడుతున్న రౌడీ షీట్లు సస్పెక్ట్ షీట్లను సమీక్షించారు. సీసీ కెమెరాల సంస్థాపన అలాగే సరైన నిర్వహణ కోసం సూచనలు జారీ చేయబడ్డాయి.గ్రామ చరిత్ర పత్రాలను ఖచ్చి తంగా నవీకరించి నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. పెండింగ్‌లో ఉన్న అన్ని కేసులపై సమర్థవంతమైన పర్యవేక్షణ సత్వర చర్యపై సిఐ జాన్ రెడ్డి, ఎస్సై పోలీసు సిబ్బందికి నొక్కిచెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సై నర్సింలు, ఏఎస్ఐ రాములు, హెడ్ కానిస్టేబుల్ నర్సింలు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం కలగకుండా చెట్లు తొలగింపు

మల్లకల్ అక్టోబర్ 28 (జనంసాక్షి)

ధరూర్ మండల పరిధిలోని గుడ్డెందొడ్డి గ్రామంలోని ప్రజాబాట ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం విద్యుత్తు ట్రాన్స్ఫార్మ దగ్గర ఉన్న చెట్లను విద్యుత్ తీగలకు అంతరాయం లేకుండా చెట్లను తొలగించారు.ఏఈ అనిల్ కుమార్ రెడ్డి,విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ బి వెంకటరాములు ఆధ్వర్యంలో సిబ్బంది కృష్ణ కలిసి ప్రైవేట్ వర్కర్స్ నరసింహులు గ్రామంలోని చెట్లను తొలగింపు చేశారు.



# కలెక్టర్ దృష్టికి మర్రికుంట చెరువు అలుగునీటి సమస్య



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 28 జనంసాక్షి**
బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ఆధ్వర్యంలో మర్రికుంట చెరువు అలుగునీటి సమస్య వల్ల పెబ్బేరు ప్రధాన రహదారిపై ట్రాఫిక్ అంతరాయం, పరిసర కాలనీల ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల ను రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లా డుతూ చెరువు అలుగు నీరు, వర్షపు నీరు పశ్చిమ వైపు వెళ్లేలా గతంలోనే రోడ్డు ఆనకట్ట నిర్మిం చబడినా ఈ మధ్యకాలంలో పాత ఆనకట్ట నుండి 400 అడుగుల దూరంలో ఎగువ వైపు కల్వర్టు నిర్మాణం చేస్తుండగా బిజెపి పార్టీ తరపున తప్పుడు నిర్మాణంపై బిజెపి పార్టీ అభ్యంతర వ్యక్తం చేయగా గత కలెక్టర్ కొంత సమయానికి ఆపివేయడం జరిగిందని అనంతరం అధికార పార్టీ ఒక నాయ కుడి స్వార్థం కొరకు నిర్మాణం చేశారని ప్రస్తుతం ఆ కల్వర్టు నిష్ప్రయోజనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెలలోనే బిజెపి పార్టీ తరపున భారీ వర్షాలు కురిసిన రెండు పర్యాయాలు బిజెపి నాయకులు పర్యటించి వర్షంతో చెరువు కింద రోడ్డుపైన మూడు నాలుగు మీటర్ల ఎత్తులో నీరు ప్రవహి ంచడం వల్ల రోడ్డుకు ఇరువైపులా భారీ భవం తులు వాణిజ్య సముదాయాల నిర్మాణాల వల్ల నీరు వెళ్లడానికి సరైన కాలువలు లేకపోవడంతో పెబ్బేరు ప్రధాన రహదారిపై ట్రాఫిక్ అంతరాయం, చుట్టుపక్కల ఇళ్లల్లోకి నీరు చేరడం భారీ వరద నీరు వల్ల వాహనాలు మునిగిపోవడం తదితర విష యాలను పత్రిక ముఖంగా, సోమవారం ప్రజావాణిలో జిల్లా అడిషనల్ కలెక్టర్ గౌరవ ఖీమ్యా నాయక్ గారికి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్ అండ్ బి, ఇరిగేషన్, ము న్సిపల్ అధికారులతో సమగ్ర సర్వే నిర్వహించి అలుగునీటి పారడానికి అనువైన ప్రదేశాన్ని గుర్తించి నూతన కల్వర్టు,కాలువల నిర్మాణం ద్వారాష్ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు న్యాయవాది మున్నూరు రవీందర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ప్రధాన కార్యద ర్శులు అరవింద్ నవీన్ కోశాధికారి శ్రీకాంత్ కార్యదర్శి కదమంచి శివ పట్టణ అధ్యక్షులు ఆగపోగు చాణక్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



**మొగుడంపల్లి, అక్టోబర్ 28 (జనం సాక్షి):** శశికల మాత ఆధ్వర్యంలో మొగుడంపల్లి, మం డలంలోని ధనశ్రీ గ్రామంలో శ్రీ భవాని మాత ఆలయంలో మంగళవారం ఉదయం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిట కిటలాడింది. సోమవారం సాయ ంత్రం అగ్ని హెూత్రం, పావమాన హెూమం, దేవతా వాహన సేవలు, భజన బృందాల కార్యక్రమాలు భక్తి వాతావరణాన్ని నెలకొల్పాయి. రాత్రి యాగశాల కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. మంగళ వారం ఉదయం ఆవాహన, అగ్ని హెూత్రం అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, యాగ పూర్ణాహుతి, మహామంగళహారతి నిర్వహిం చారు. కార్యక్రమంలో శ్రీ ష. బ్ర 108 వీరేశ్వర శివచార్యులు హీరా మాట్ ధనశ్రీ మాట్లాడుతు భవాని మాత గురించి అదే విధంగా హిందుత్వం గురించి గొప్పగా వివరించారు. శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ బర్ధిపూర్ ఆశ్రమం.శ్రీ ష. బ్ర డా. చంద్రశేఖర్ శివచార్య మహా స్వాములు హీరా మాట్ బీమాలఖేడ్.శ్రీ డా. రాజయ్య స్వామి ఆశ్రమం రంజోల్ స్వామిజీ, గ్రామ ప్రజలు, భక్తులు అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.

# గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ తనిఖీ



**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి)**
సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్పల్లి గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురు కుల పాఠశాల, తెలంగాణ సామాజిక బాలికల గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రి యను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు భోజనం చేస్తుంటే టీ చర్‌లు ఎవ్వరు మానిటర్ చెయ్యట్లేదనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు బోజన ప్రక్రియను మానిటర్ చేస్తేనే వారు క్రమశిక్షణ పాటిస్తారని ఇష్టానుసారంగా వదిలేస్తే ఎలా అని ప్రిన్సిపల్ పైన మండిపడ్డారు. రోజు విద్యార్థులందరూ తిన్నకే టీచర్‌లు అందరూ తినాలని ప్రిన్సిపల్, ఉపాధ్యాయులను హెచ్చరించారు. ఆహార పదార్థాలను తనికి చేశారు. విద్యార్థుల హాజరు ప్రకారం రైస్ కూరగాయలు కొలత ప్రకారం ఇవ్వాలని ఫుడ్ చెకింగ్ టిచర్‌ను ఆదేశించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల భోజనం వసతి, చదువు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## గాలికుంటు టీకాలను ఉపయోగించుకోవాలి

**- అసిస్టెంట్ డైరెక్టర్ శిరీష**

**శివ్వంపేట అక్టోబర్ 28 జనంసాక్షి:**
గాలికుంటూ టీకాలను రైతులు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యశాఖ రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్, డాక్టర్ శిరీష రెడ్డి పిలుపునిచ్చారు. శివ్వంపేట మండలం గూడూరు, చెన్నాపూర్ గ్రామాల్లో మండల వెటర్నరీ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పశువులకు వేస్తున్న గాలి కుంటూ టీకాల కార్యక్రమాన్ని మంగళవారం శిరీష రెడ్డి ఆకస్మికంగా సందర్శించి, గాలికుంటు టీకాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిరీష రెడ్డి మాట్లాడుతూ గాలికుంటూ టీకాలను సకాలం లో తీసుకోవడం వలన పశువులలో గాలికుంటూ వ్యాధిని నివారించంచవచ్చునన్నారు. ఈ గాలికొంటూ టీకాల కార్యక్రమం ఈ నెల 15 నుండి నవంబర్ 14 వరకు జరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించగలరని ఆమె సూచించారు. ఆ తర్వాత మండల పరిధిలోని చెన్నాపూర్‌లో జరుగుతున్న గాలికుంటూ టీకాల కార్యక్రమాన్ని వీబీఆర్ఐ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శిరీష పరిశీలించి జరుగుతున్న కార్యక్రమం పై రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఆమె వెంట మండల పశువైద్యాధికారి, డాక్టర్ జే. సంధ్యారాణి, డాక్టర్ ప్రియాంక, వీఏలు భాగ్యలక్ష్మి, కీర్తి, ఓఎస్ లు ఎల్లయ్య, వెంకట్, గోపాలమిత్ర గణేష్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్సీ



**రాయికోడు,అక్టోబర్ 28,(జనం సాక్షి)**
రాయికోడ్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన చాకలి వెంకటేశంకు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజి రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా చాకలి వెంకటేశం ఎమ్మెల్సీ అంజిరెడ్డికి జిల్లా బిజెపి అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సత్యనారాయణ రావు మృతి పట్ల ఎమ్మెల్యే పల్లా నివాళులు

**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 28 :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మంగళవారం ఉదయం స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హైదరాబాదులోని వారి స్వగృహంనకు వెళ్లి సత్యనారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజ ేశారు. ఈసందర్భంగా పల్లా మాట్లాడుతూ.. హరీష్ రావ్ గొప్ప నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారంటే దాని వెనుక వారి తండ్రి యొక్క కృషి ఎంతో ఉందని, సత్యనారాయణ మృతి తన్నీరు కుటుంబానికి తీరని లోటు అని తెలిపారు.





# కనుల పండుగగా...
# ఉద్దాల మహోత్సవం

- మార్మోగిన గోవిందా నామస్మరణ
- ఉత్సవానికి పోటెత్తిన భక్తజనం
- స్వామివారికి పాదుకులకు తాకేందుకు బారులు తీరిన భక్తులు

**మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 28 (జనం సాక్షి):** తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామి ప్రతి రూపమైన మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ కొండల్లోని కాంచనగుహలో స్వయంభూగా వెలసి పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి స్వామి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రధాన ఘట్టమైన ఉద్దాల మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వడ్డేమాన్ లోని ఉద్దాల కర్మాగారంలో దళితులు నియమనిష్ఠలతో కురు మర్తి స్వామి, పద్మావతి అమ్మవార్ల పాదుకలను తయారు చేశారు. పల్లమర్రి లోని మేదరులు తయారు చేసిన చాట ఉద్దాల మండపానికి రాగానే స్వామివారి పాదుకలను చాటలో ఉంచి ఉద్దాల మండపం ముందు ఉంచారు. అక్కడ నెల్లి వంశీయులు తొలి పూజ చేయగానే స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, బాలల హక్కుల పరిరక్షణ రాష్ట్ర చైర్ పర్సన్ సీత దయాకర్ రెడ్డి, రాష్ట్ర పశు సంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలితమ్మ, దేవస్థానం చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





అనంతరం స్వామివారి పాదుకలు ఉన్న చాటను తలపై ఉంచుకునేందుకు ఒకరినొకరు పోటీపడ్డారు. అక్కడ వేలాదిగా తరలి వచ్చినభక్తులు సమక్షంలో ఉద్దాల మండపం నుంచి సమీపంలోని ఊక చెట్టు వాగు లోకి తీసుకెళ్లారు. అక్కడ వేలాదిగా తరలివచ్చిన భక్తజనం స్వామివారి పాదుకలను తాకేందుకు పోటీపడ్డారు. పోలీసులు పాదుకలు ఉన్న చాటను భక్తుల తలపై మీదుగా తీసుకెళ్లారు. అక్కడ తిరునాళ్లు తలపించింది. అక్కడి నుంచి అప్పంపల్లి గ్రామ సమీపంలోని చిల్లబాట వెంబడి పాదుకులను తీసుకెళ్లారు. తిరుమలాపూర్ గ్రామానికి చేరగానే భక్తులు ఘన స్వాగతం పలికారు. స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారి పాదుకలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి అందంగా అలంకరించిన ట్రాక్టర్ పై స్వామి వార్ల పాదుకలను ఉంచి ఊరేంపుగా ఉద్దాల గుండుకు చేర్చారు. అక్కడ వేలాదిగా తరలివచ్చిన భక్తజనం శివసతుల నాట్యాలు, భక్తుల గోవింద నామస్మరణతో కురుమతి గిరులు పులకరించాయి. కొండ దిగువన జాతర మైదానంలో స్వామివారి పాదుకలను ఉంచిన ట్రాక్టర్ మూడు ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం కొండపై గల స్వామివారి ఆలయానికి చేర్చారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉద్దాల మండపంలో స్వామివారి పాదుకలను ఉంచి భక్తులకు దర్శనం ఇచ్చారు. స్థానిక శాసన సభ్యులు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర పశు సంవర్ధక,డైరీ అభివృద్ధి ,మత్స్య,క్రీడలు,యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలితమ్మ,లు పాల్గొన్నారు. ఎస్.పి.డి.జానకి బందోబస్తు పర్యవేక్షించారు.



